This Question Paper contains 4 Printed Pages.

**21T(A)**

# SOCIAL STUDIES, Paper - I

*(Telugu version)*

**Parts A and B**

***Time : 2 hours 45 min.]*** ***[Maximum Marks : 40***

**సూచనలు :**

1. ప్రశ్నాపత్రం చదువుకోవడానికి **15** నిముషాలు, జవాబులు వ్రాయడానికి **2.30** గం.లు కేటాయించబడింది.
2. **పార్టు–A** ప్రశ్నాపత్రాన్ని జవాబు పత్రంలో వ్రాయాలి.
3. **పార్టు–A** ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమ వెంట తీసుకువెళ్ళవచ్చు.
4. **Map** మరియు **పార్టు–B** (బిట్ పేపర్) లను జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

---

## Part - A

***Time : 2 Hours*** ***Marks : 30***

### SECTION - I

*4×1=4*

**సూచనలు:**

(*i*) క్రింది **నాలుగు** ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.

(*ii*) ప్రతి ప్రశ్నకు **1** మార్కు.

1. తమిళనాడులోని కుడంకుళం అణువిద్యుత్ కేంద్రం స్థాపనను ప్రజలు ఎందుకు వ్యతిరేకించారు?
2. ఒకే పనికి స్త్రీల కంటే పురుషులకు ఎక్కువ వేతనాన్ని సాధారణంగా ఎందుకు చెల్లిస్తారు?

3. పటాన్ని పరిశీలించి క్రింది ప్రశ్నకు సమాధానం రాయండి.




**ప్రశ్న:** జనవరి నెలలో సగటు ఉష్ణోగ్రత 10°C గల ఏవైనా రెండు రాష్ట్రాల పేర్లు పేర్కొనండి.

4. ఉత్పత్తి కారకాలని వేటినంటారు?

## SECTION - II

*5×2=10*

సూచనలు: *(i)* క్రింది **ఐదు** ప్రశ్నలకు 5 లేక 6 వాక్యాలలో సమాధానాలు రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు **2** మార్కులు.

5. ప్రజలు అవ్యవస్థీకృత రంగంలో పనిచేయడానికి సాధారణంగా ఇష్టపడరు. ఎందువలన?

6. మీ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో ఆహార వృథాను అరికట్టడానికి సూచనలు వ్రాయండి.

7. క్రింది సమాచారాన్ని చదివి, మీ పరిశీలనను రాయండి.



**8.** భారతదేశంలో ప్రపంచీకరణ ప్రభావాలను వివరించండి.

**9.** సేంద్రీయ వ్యవసాయం జీవవైవిధ్యాన్ని ఎలా పెంపొందిస్తుందో తెలపండి.

## SECTION - III

*4×4=16*

**సూచనలు :** *(i)* క్రింది **నాలుగు** ప్రశ్నలకు 10 లేక 12 వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.

*(ii)* ఈ ప్రశ్నలకు అంతర్గత అవకాశం (internal choice) కలదు.

*(iii)* ప్రతి ప్రశ్నకు **4** మార్కులు.

**10. (A)** భారతదేశపు దీవుల గురించి వర్ణించండి.

**(లేదా)**

**(B)** "అభివృద్ధిని సాధించడంలో పర్యావరణ అంశాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలి" – వివరించండి.

**11. (A)** ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది శాస్త్రజ్ఞులు ఒక విషయంపై ఏకీభవిస్తున్నారు. మానవ కారణంగా భూగోళం వేడెక్కుతోంది అన్నది వాస్తవం. ఇది తీవ్ర పరిణామాలకు దారి తీస్తోంది. రాబోయే సంవత్సరాలలో వాతావరణంలో తీవ్ర పరిణామాలు సంభవించవచ్చని, జీవ మనుగడకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. భూగోళం వేడెక్కటానికి దోహదం చేసే మానవ కారణ అంశాలలో అడవిని నరికివెయ్యటం ఒకటి.

**ప్రశ్న :** పై అంశాన్ని చదివి, 'శీతోష్ణస్థితి మార్పు' గురించి వ్యాఖ్యానించండి.

**(లేదా)**

**(B)** కుటుంబాలు వలస వెళ్ళినపుడు తల్లిదండ్రులతో పాటు వెళ్ళే చిన్నపిల్లలకు శిశు సంరక్షణ కేంద్రాలు ఉండవు. పెద్ద పిల్లలు కొత్త ప్రదేశంలో చదువు కొనసాగించే వీలు ఉండదు. వాళ్ళు స్వగ్రామాలకు తిరిగి వెళ్ళినప్పుడు అక్కడి పాఠశాలలు కూడా వాళ్ళని మళ్ళీ చేర్చుకోవు. చివరికి వాళ్ళు బడికి వెళ్ళటం మానేస్తారు. కుటుంబంలో కేవలం మగవాళ్ళే వలసకి వెళ్ళినప్పుడు కుటుంబ బాధ్యతలు, వృద్ధుల సంరక్షణ భారం అంతా ఆడవాళ్ళ మీద పడుతుంది. ఇటువంటి కుటుంబాలలోని ఆడపిల్లల మీద తమ్ముళ్ళు, చెల్లెళ్ళను చూసుకోవాల్సిన భారం ఉండి చివరకు చాలామంది బడి మానేస్తారు.

**ప్రశ్న :** "వలస కుటుంబాలలోని అధిక శాతం పిల్లలు బడి మధ్యలోనే మానేస్తున్నారు." – వ్యాఖ్యానించండి.

**12. (A)** ఇచ్చిన గ్రాఫ్‌ను చదివి క్రింది ప్రశ్నలకు సమాధానం రాయండి.




(1) ఏ సంవత్సరములో జనాభా పెరుగుదల తగ్గింది?

(2) ఎన్ని సంవత్సరాల కొకసారి జనగణన క్రమం తప్పకుండా చేపడతారు?

(3) స్వాతంత్ర్యం తరువాత భారతదేశంలో జనాభా పెరుగుతూనే ఉండుటకు గల కారణాలేవి?

(4) జనాభా విస్పోటనం వల్ల కలిగే సమస్యలేవి?

**(లేదా)**

**(B)** క్రింది సమాచారాన్ని కమ్మీ (బార్ గ్రాఫ్) రేఖాచిత్రంలో చూపండి. మీ పరిశీలనను రాయండి.

| వరుస సంఖ్య | రాష్ట్రం | అక్షరాస్యత రేటు |
|---|---|---|
| 1 | పంజాబ్ | 77 |
| 2 | హిమాచల్ ప్రదేశ్ | 84 |
| 3 | బీహార్ | 64 |

**13. (A)** ఇవ్వబడిన భారతదేశ పటంలో ఈ క్రింది వానిని గుర్తించుము.

(1) హిమాచల్ ప్రదేశ్ (2) తుంగభద్రా నది

(3) ఆరావళి పర్వతాలు (4) ఇందిరా పాయింట్

**(లేదా)**

**(B)** (1) భారతదేశంలో ఎత్తయిన శిఖరం (2) అగ్నిపర్వత ఉద్భూత దీవులు

(3) ఆంధ్రప్రదేశ్‌లోని ఉప్పునీటి సరస్సు (4) అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం